క్లుప్తంగా

సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

సింహాచలం: అడవివరం దరి విజినిగిరిపాలెం లోని ఉమాచంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం అభిషేకాలు, పూజలు విశేషంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్‌కృష్ణశర్మ ఈ పూజలు నిర్వహించారు.

విశేషంగా అప్పన్న నిత్యకల్యాణం



యజ్ఞోపవీత ఘట్టం నిర్వహిస్తున్న అర్చకుడు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్ఠంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

సబ్బవరం: దేశ ఆర్థిక అభివృద్ధిలో జనాభా ఎంతో కీలకమనిఆ సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతాలక్ష్మి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకుని అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకున్నప్పుడే దేశం పురోగతి సాధిస్తుందన్నారు. దేశంలో మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు గోవిందరావు,రామకృష్ణ,ఇంద్రసేన,రవీంద్ర,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం

సబ్బవరం: ఇరువాడ జాతీయ రహదారిని ఆనుకుని డ్రైనేజీ సమస్య ఉండటంతో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మంగళవారం పరిశీలించారు. దీనిపై జాతీయ రహదారుల అధికారులతో సమావేశం నిర్వహించి వారం రోజుల్లోపు పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కర్రిబాబు, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్,నాయకులు కనకరాజు,మోపాడ అప్పారావు,దనిమిరెడ్డి శ్రీనివాసరావు,యర్రంశెట్టి రాము, విరోతి రామారావు,టి. శేఖర్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం



జాతీయ రహదారిపై గుర్తించిన మృతుడు

సబ్బవరం: అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారిపై మండలంలోని ఇరువాడ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం మంగళవారం లభ్యమైంది. మృతదేహాన్ని వీఆర్‌ఏ శంకరరావు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ ఎల్. సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జాతీయ రహదారిపై వెళ్లిన వాహనం నుంచి జారిపడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు చామనచాయలో ఉండడంతో పాటు ఒంటి మీద రగుడు గాయాలు ఉన్నాయన్నారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తిస్తే 94407 96089,93469 12075 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రిలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు దాసరి కనకరాజు. పుట్టుకతోనే దివ్యాంగుడు. వలంటీర్ వ్యవస్థ వచ్చిన తర్వాత తన కష్టాలు ఎలా తీరాయో ఆయన మాటల్లోనే...

నాకు పుట్టుకతోనే కుడికాలు, కుడిచేతికి పోలియో. స్టిక్స్ ఆధారంతో నడుస్తున్నాను. టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ అందుకోవడానికి నానా ఇబ్బందులు పడ్డాను. ప్రహ్లాదపురం నుంచి వేపగుంట జోనల్ కార్యాలయానికి మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వచ్చేది. ఉదయం వెళ్తే సాయంత్రం వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేది. ఒక్కోసారి మూడు నుంచి నాలుగు సార్లు ప్రహ్లాదపురం నుంచి జోనల్ కార్యాలయానికి తిరగాల్సి వచ్చేది. ఆటోలకే నగదు వెచ్చించాల్సిన పరిస్థితి ఉండేది. నానా బాధలు పడేవాడ్ని. 2019లో ముఖ్యమంత్రిగా వచ్చిన జగనన్న దివ్యాంగులు, వృద్ధుల కష్టాలు తీర్చారు. ఆయన ప్రవేశ పెట్టిన వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటికే వచ్చి పింఛన్ ఇవ్వడం మా పాలిట వరంగా మారింది. ప్రతీ నెలా ఒకటో తేదీన తెల్లవారుజామునే మా ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తున్నారు. సచివాలయం ద్వారా లభించే సేవలకు వలంటీర్ మాకు వారధిగా నిలుస్తున్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు. పవన్ కల్యాణ్ వలంటీర్లను ఉద్దేశించి తప్పుగా మాట్లాడడం తగదు. తక్షణమే క్షమాపణ చెప్పాలి.

క్షమాపణ చెప్పాల్సిందే..

- పవన్ వ్యాఖ్యలపై వలంటీర్ల మండిపాటు
- కొనసాగుతున్న నిరసనలు
- సేవలందిస్తున్న వలంటీర్లపై పవన్ అనుచిత వ్యాఖ్యలు సరికావని సర్వత్రా ఆగ్రహం

సింహాచలం/పరవాడ: జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తమను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలపై వలంటీర్లు తమ నిరసన గళం వినిపిస్తున్నారు. పవన్ మతి చెడి మాట్లాడుతున్నాడని మండిపడుతున్నారు. సేవా దృక్పథంతో తామంతా పనిచేస్తుంటే సహించలేని టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ లేని పోని ఆరోపణలు చేయడాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. పవన్‌కల్యాణ్ వెంటనే క్షమాపణ చెప్పాలని వలంటీర్లు డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క వలంటీర్ల సేవలపై పలు పథకాల లబ్ధిదారులు, ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. వలంటీర్ వ్యవస్థతో తమ కష్టాలు గట్టెక్కాయని పింఛన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాంటి వారిని కించపరిచేలా పవన్ కల్యాణ్ మాట్లాడటం సరికాదని మండిపడుతున్నారు.ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న వారిపై పవన్‌కు ఎందుకు కడుపు మంటో అర్థం కావడం లేదన్నారు. ఏం మాట్లాడుతున్నారో ఓ సారి ఆలోచించుకోవాలని ప్రజలు హితవు పలికారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల మరింత పలచన అవుతారని చురకలంటించారు.

పవన్ వ్యాఖ్యలపై నిరసన

పరవాడ: జనసేన అధినేత పవన్ కల్యాణ్ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గొర్లివానిపాలెం గ్రామ వలంటీర్లు మంగళవారం నిరసన తెలిపారు. మానవహారంగా ఏర్పడి పవన్‌కల్యాణ్ డౌన్‌డౌన్, ప్యాకేజీ స్టార్ డౌన్, డౌన్, దత్తపుత్రుడు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. వలంటీర్లకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కరోనాలో ప్రజలకు అండగా నిలిచాం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వలంటీర్ వ్యవస్థ కరోనా కష్టకాలంలో ప్రజలకు సంజీవినిగా ఉపయోగపడింది. కుటుంబ సభ్యులే దగ్గరకు వెళ్లలేని పరిస్థితిలో ప్రాణాలకు తెగించి ఇంటింటికీ తిరిగి సేవలందించాం. ప్యాకేజీ స్టార్ పవన్ కల్యాణ్‌కు అన్నీ ప్యాకేజీలుగానే కనిపిస్తాయి. వలంటీర్లు చేస్తున్న సేవను చూసి ఆయన ఓర్వలేకపోతున్నారు. పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వలంటీర్లకు క్షమాపణ చెప్పాలి. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

– శరగడం శ్రీను, వలంటీర్, పెందుర్తి

ఓర్వలేకే పవన్ విమర్శలు



వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే నా కర్తవ్యం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో తమా కుటుంబానికి అనేక విధాలుగా లబ్ధి చేకూరింది. రుణమాఫీ, ఆటో మిత్ర, దివ్యాంగ పింఛన్, విద్యా దీవెన, ఆరోగ్య శ్రీ, రైతు భరోసా పథకాలతో సుమారు రూ.3 లక్షల మేర లబ్ధి పొందాను. నా కుటుంబం హాయిగా జీవనం గడుపుతుంది. నన్ను, నా కుటుంబాన్ని ఆదుకున్న జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటా. వచ్చే ఎన్నికల్లో జగనన్నకే నా మద్దతు ప్రకటిస్తున్నాను. పవన్ కల్యాణ్‌లాంటి ఓర్వలేక మాట్లాడడమే తప్పా వారికి మిగిలింది శూన్యం.

– మాకిరెడ్డి రమణమ్మ, వెన్నలపాలెం

మాకు గుర్తింపు వచ్చింది



జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు విశేష సేవలదిస్తున్నందుకు నాకు సేవారత్న అవార్డు అందించింది. నాకు చాలా ఆనందంగా ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడమే మా లక్ష్యం. ప్రభుత్వం కల్పించిన వలంటీర్ ఉద్యోగం నాతో పాటు కుటుంబానికి అనేక విధాలుగా గౌరవ మర్యాదలు తెచ్చిపెట్టింది. జగనన్నకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకోవాలి.

– పి.ధనలక్ష్మి, వలంటీరు, వెన్నలపాలెం

పవన్ క్షమాపణ చెప్పాలి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థను అవహేళన చేసిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో వలంటీర్లు ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించిన సమయంలో పవన్‌ఎక్కడ దాక్కున్నారో సమాధానం చెప్పాలి. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా జగనన్న అడుగులు వేస్తుంటే పవన్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఇకపై ఆవాకులు చవాకులు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

– కోమటి శేష, ఈ.బోనంగి, వలంటీరు

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే అదీప్‌రాజ్



ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

సబ్బవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. మండంలోని గొటివాడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత వైఎస్సార్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో టీడీపీ జెండాలు పట్టుకున్నవారికే ప్రభుత్వ పథకాలు అందజేసేవారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పలు సేవలకు సంబంధించి189 అర్జీలు రాగా ఇప్పటికే 175 అర్జీలు పరిష్కరించినట్టు చెప్పారు.

పవన్‌వి దిగజారుడు వ్యాఖ్యలు

ప్రభుత్వాన్ని విమర్శించే అవకాశం లేకపోవడంతో పవన్ కల్యాణ్ వలంటీర్లపై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని అదీప్‌రాజ్ అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో మరింత దుష్ప్రచారం చేస్తారని తెలిపారు. పవన్ తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, సర్పంచ్ సాలాపు మీణ,జగనన్న సురక్ష కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జి కొటాన రాము, మండల జేసీఎస్ కన్వీనర్ సబ్బవరపు ముత్యాలనాయుడు, ఎంపీడీవో రమేష్ నాయుడు, సీఐ రంగనాథం, ఏవో పోతల సత్యనారాయణ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ విరోతి అప్పలనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కాపుశెట్టి శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పోలీసులకు బ్రహ్మకుమారీల సత్కారం



స్టీల్‌ప్లాంట్ సీఐ, ఎస్‌ఐలు, సిబ్బందిని సత్కరిస్తున్న బ్రహ్మకుమారీలు

ఉక్కునగరం: ఓం శాంతి బ్రహ్మకుమారీలు మంగళవారం స్టీల్‌ప్లాంట్ పోలీసులను సత్కరించారు. కోవిడ్ సమయంలో పోలీసులు చేసిన సేవలను గుర్తించి వారిని సత్కరించాలని బ్రహ్మకుమారీ ముఖ్య కేంద్రం మౌంట్ ఆబూ నుంచి వచ్చిన సూచనల మేరకు పెదగంట్యాడ వినాయక నగర్ వుడా కాలనీకు చెందిన బ్రహ్మకుమారీ కేంద్ర ఇన్‌చార్జ్ శాంతి నేతృత్వంలో సత్కరించారు. సీఐ వి. శ్రీనివాసరావు, ఎస్‌ఐలు వరలక్ష్మి, శ్రీకాంత్, సిబ్బందికు మౌంట్ అబూ నుంచి వచ్చిన శాలువాలు, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో సీఐ వి. శ్రీనివాసరావు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు..



అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సబ్బవరం: ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కరించేందుకు ప్రభుత్వం గడపగడపకు కార్యక్రమం నిర్వహిస్తుందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తెలిపారు. సబ్బవరం మేజర్ పంచాయతీ పరిధిలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గెడ్డం వీధిలో డ్రైన్లు నిర్మించాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రారంభోత్సవాలు

కార్యక్రమంలో భాగంగా సబ్బవరంలో ఎమ్మెల్యే అదీప్ రాజ్ పలు ప్రారంభోత్సవాలు చేశారు.సబ్బవరం ప్రాంతీయ పశు వైద్యశాలలో రూ.14.5 లక్షలతో నిర్మించిన వ్యాధి నిర్ధారణ కేంద్రం భవనంతో పాటు మండల పరిషత్ పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, పార్టీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు కొటాన రాము, నాయకులు యడ్ల నాయుడు, బోకం రామునాయుడు,శరగడం రాము, పల్ల కృష్ణ,యర్రంశెట్టి రాము, బంతికోళ్ల పద్మ, దెడ్డం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

‘జగనన్న సురక్ష’తో అన్ని వర్గాలకు మేలు

ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్



లబ్ధిదారునికి ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తదితరులు

పరవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. చింతల గొర్లివానిపాలెంలో సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రసంగించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహ సారథులతో ఇంటింటి సర్వే చేపట్టి అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందించడమే సీఎం వైఎస్ జగన్ ఉద్దేశమన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ వంటి కార్యక్రమాలను ప్రారంభించి ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేశారని చెప్పారు. గత ప్రభుత్వంలా కాకుండా వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. ఎటువంటి రుసుం లేకుండా ప్రభుత్వం 11 రకాల సేవలు అందిస్తుందని చెప్పారు. అంతకుముందు గొర్లివానిపాలెంలో 740 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మిశ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, తహసీల్దారు పి.కనకారావు, వైస్ ఎంపీపీ బందం నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, గొర్లివానిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు, ఉప సర్పంచ్ రామారావు పాల్గొన్నారు.

- వెన్నలపాలెంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామానికి చెందిన 284 మంది లబ్ధిదారులకు పలు రకాల ధ్రువపత్రాలను ఎంపీడీవో వి.హేమసుందర్రావు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు పి.కనకారావు, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉద యం 7 నుంచి 8 వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం పాల్గొన్నారు.

ఘనంగా పాదాలమ్మ, బంగారమ్మ పండగ



అమ్మవార్లకు నూతన వస్త్రాలు సమర్పిస్తున్న ఏఈవో, సూపరింటెండెంట్



వినాయకుడు, రామలక్ష్మణులు, ఆంజనేయస్వామి, శ్రీకృష్ణుడి వేషధారణల్లో చిన్నారులు

సింహాచలం: సింహగిరి గ్రామదేవతలు ఉమామహేశ్వరి పాదాలమ్మ, బంగామమ్మ అమ్మవార్ల వార్షిక మహోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. సింహగిరిపై అన్నదాన భవనం వద్ద కొలువుదీరిన అమ్మవారి ఘటాలను గిరిజనులు, సింహగిరి పునరావాసులు తరలివచ్చి దర్శించుకున్నారు. భక్తి శ్రద్ధలతో అమ్మవార్లకు పూజలు చేశారు. మహిళలు అమ్మవారికి పసుపుకుంకుమలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. రాత్రి అణుపు మహోత్సవాన్ని విశేషంగా నిర్వహించారు. పండగను పురస్కరించుకుని సింహగిరికి చెందిన పలువురు చిన్నారులు వినాయకుడు, రామలక్ష్మణులు, ఆంజనేయస్వామి, శ్రీకృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్నారు. అణుపు మహోత్సవంలో పులివేషాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి.

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం తరఫున ఘటాల ఆలయంలో అమ్మవార్లకు దేవస్థానం ఏఈవో భ్రమరాంబ, సూపరింటిండెంట్ సునీల్ నూతన వస్త్రాలు సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అమ్మవారి పండగను పురస్కరించుకుని మధ్యాహ్నం 2.30గంటల వరకు మాత్రమే సింహగిరిపై వరాహ లక్ష్మీనృసింహస్వామి దర్శనాలు కల్పించారు. తదుపరి ఆలయ కవాట బంధనం చేశారు.

గంగవరం పోర్టు కార్మికుల భిక్షాటన

పెదగంట్యాడ: గంగవరం పోర్టు నిర్మాణం జరిగితే గంగవరం, దిబ్బపాలెంలోని మత్స్యకారుల బతుకుల్లో వెలుగులు వస్తాయని అనుకున్నామని, కానీ అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం కార్మికులను ఇలా బిచ్చగాళ్లను చేస్తుందని అనుకోలేదని గంగవరం పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావు అన్నారు. జీతాలు పెంచాలని కోరుతూ గంగవరం పోర్టు కార్మికులు చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలు మంగళవారం 8వ రోజుకు చేరుకున్నాయి.

ఈ ఆందోళన కార్యక్రమంలో భాగంగా కార్మికులంతా కలిసి పాత గాజువాక జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. పోర్టు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పాత గాజువాక జంక్షన్ నుంచి పెదగంట్యాడ వరకూ భిక్షాటన చేశారు.

విశాఖ ఉక్కును కాపాడుకుంటాం



దీక్షా శిబిరంలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకుల

కూర్మన్నపాలెం: కార్మికులు పట్టువదలక ఉక్కు పరిశ్రమ కోసం నిద్రాహారాలు మాని పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ప్రశ్నించారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే దీక్షలు మంగళవారం నాటికి 880వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సంస్థకు చెందిన పలువురు కార్మికుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలని డిమాండ్ చేశారు. ఉక్కు పోరాటం మొదలుపెట్టి 880 రోజులు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును ఇంత చిన్నచూపు చూడడం సరికాదన్నారు.